మురుగును తొలిగించిన అధికారులు

మురుగును తొలిగిస్తున్న కార్మికులు | పనులు చేయిస్తున్న పంచాయతీ సెక్రటరీ

నర్సాపూర్, జూలై1: మండలంలోని లింగాపూర్‌లో మురుగు నీటితో ఇబ్బందులు అనే శీర్షికన నమస్తే తెలంగాణలో సోమవారం ప్రచురితమైంది. ఈ శీర్షికకు అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికులతో హుటాహుటీన రోడ్డుపై మురుగు నీటిని తొలిగించారు. గ్రామంలో ఓ వ్యక్తి వ్యక్తిగత విషయాలతో నీరు వెళ్ళే మార్గాన్ని మూసివేయడంతో నీరు రోడ్డుపై నిలిచిపోవడం జరిగిందని వెల్లడించారు. వారం రోజులుగా ఎంత నచ్చజెప్పినా వినలేదని, సోమవారం మురుగు నీటిని తొలిగించారని తెలిపారు. దీంతో గ్రామస్తులు, నమస్తే తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు త్వరగా పరిష్కరించాలి: ఎస్పీ

అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ డాక్టర్ బాలస్వామి

మెదక్ అర్బన్, జూలై1: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. హైదర్‌గూడకు చెందిన ఆండాలు తనకు 2003లో అదే గ్రామానికి చెందిన మహేశ్‌తో వివాహం జరిగిందని, ఒక పాప, బాబు ఉన్నారని తెలిపింది. మూడేండ్ల నుంచి తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, దీంతో పాప తన భర్త దగ్గరనే ఉన్నదని, తాను బాబుతో తూప్రాన్‌లో కిరాయికి ఉంటున్నానన్నారు. తమ తల్లిదండ్రులు భూమి ఇస్తామన్నా వినడంలేదని, తనని మానసికంగా శారీరకంగా వేధిస్తూ అదనపు కట్నం తేవాలంటున్నాడన్నారు. తన భర్తపై చట్టపరమైన చర్య తీసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదీకి తగిన న్యాయం చేయాలని తూప్రాన్ సీఐకి ఎస్పీ సూచించారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

పెద్దశంకరంపేట, జూలై 1: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. సోమవారం బాయికాడి పద్మయ్య ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని చీలపల్లిలో పాఠశాల హెచ్ఎం ఆసూరి రామచంద్రాచారి ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడు తూ విద్యలో ప్రామాణికత పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఖేడ్ అన్నారు. గత ప్రభుత్వం 10 ఏండ్లుగా విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్, పీఆర్టీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్, మెదక్ జిల్లా పర్టీయూ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంద్రప్రకాశ్, బొడ్డ శ్రీనివాస్, శంకర్, కెవి రవిందర్, శ్రీనివాస్, మారుతి, రాజేశ్వర్‌రావు, సుభాశ్, విఠల్, గోపి, ప్రసన్న, ఆనంద్ పాల్గొన్నారు.

కౌలు రైతుకూ రైతుభరోసా ఇవ్వాలి: ఎంపీపీ

శివ్వంపేట, జూలై 1: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కౌలు రైతుకూ రైతు భరోసా అందించాలని శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. సోమవారం శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించే రైతుభరోసా పథకానికి సంబంధించి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కొందరు రైతులు ట్రాక్టర్ లేదా ఇతర వాటికి టాక్స్ కట్టి లోన్ తీసుకుని వ్యవసాయం చేస్తున్న వారూ ఉన్నారని, ఆ రైతులకు ఐటీతో ముడిపెట్టకూడదన్నారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ 10 ఎకరాల వరకు ఉన్న రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలని తీర్మానం చేశారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఏవో లావణ్య, ఎంపీటీసీలు ఇందిరశ్రీనివాస్, నువ్వుల దశరథ, గోవింద్‌నాయక్, పీఏసీఎస్ సీఈఓ మధు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, నాయకులు బండారి గంగాధర్, యాదాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతురక్షణ సమితి జిల్లా గౌరవాధ్యక్షులు మైసయ్యయాదవ్, రైతులు పాల్గొన్నారు.

5న జాబ్ మేళా

మెదక్ మున్సిపాలిటీ, జూలై 1: ఇంటర్మీడియట్ పూర్తైన విద్యార్థులకు ఈనెల 5న ఎమ్ఎస్ఎన్ ల్యాబ్స్‌లో టెక్నికల్ ట్రెయినీల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీ, ఎంపీసీ విద్యార్థులు, ఒకేషనల్ కోర్సు విద్యార్థులైతే ఎమ్ఎల్‌టీ బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. 20 ఏండ్లలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. పదో తరగతిలో 60 శాతం, ఇంటర్‌లో 55 శాతం మార్కులతో ఉతీర్ణులై ఉండాలన్నారు. కెమిస్ట్రీ, ఆంగ్లం బేసిక్స్‌లో రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. ఈ ప్రోగ్రాంలో ఎంపికైన విద్యార్థులకు బీఎస్సీ చదివిస్తూ, టెక్నికల్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో నెలకు రూ.11 వేల ఉపకార వేతనం, ఉచిత వసతి, ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్ఎస్ఎన్ కంపెనీలో ఉద్యోగం పర్మినెంట్ చేయబడుతుందన్నారు. అర్హత కలిగిన వారు పది, ఇంటర్ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో హాజరు కావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. వివరాలకు సంప్ర: 8143366630 / 9989554915.
NT-325858

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

NAME

I, MOHAMMAD QAVI UR RAHMAN (New Name), previously called MOHAMMED QAVI UR REHMAN (Old Name), private retired employee, R/o. H.No. 12-3-144, Khadar pura, Siddipet Town & (Urban) Mandal, Siddipet (Dist)-502103, TS have changed my name as MOHAMMAD QAVI UR RAHMAN for all purpose
NT-325869

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదాతు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, జూలై 1: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు -24కు హెచ్ఎం, టీచర్లు ఈనెల 10వ తేదీలోగా http://natrional award stoteachers, education. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రాధాకిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రతుల రెండు సెట్లను సంబంధిత యాజమాన్యాల ద్వారా ఈనెల 10వ తేదిలోగా డీఈవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

బీడీ కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దు

రామాయంపేట, జూలై 1: బీడీ కార్మికులకు సరైన ఆకు తంబాకు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి హెచ్చరించారు. సోమవారం బీడీ పరిశ్రమలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు అక్కన్నపేటకు చెందిన బీడీ టేకేదార్ ఆకు తంబాకు వేయడంతో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాడన్నారు.

నాటి హరితహారమే.. నేటి వన మహోత్సవం

- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, జూలై1: నాటి హరితహారాన్నే నేడు వన మహోత్సవంగా పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీపీ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో హరితహారంలో భాగంగా హైదరాబాద్‌లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటడంతో ప్రపంచంలోనే గ్రీన్ నెట్స్ సిటీగా అవార్డు వచ్చిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇది చివరి సమావేశమని, ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అభినందించారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎంపీటీసీలు, జడ్పీటీసీలను సత్కరించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధులత, ఎంపీపీ జ్యోతి, తహసీల్దార్ కమలాద్రి, జడ్పీటీసీ బాబ్యానాయక్, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు సునీతారెడ్డి పర్యటన

కౌడిపల్లి, జూలై1: నేడు కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పర్యటించనున్నారు. తిమ్మాపూర్‌లో నిర్మించిన ముదిరాజ్ సంఘ భవనం, గౌడ సంఘ భవనం ప్రారంభించనున్నారు.

వన మహోత్సవాన్ని కొనసాగించాలి

చిలిపిచెడ్, జూలై 1: మండలంలోని అన్ని గ్రామాల్లో వన మహోత్సవాన్ని కొనసాగించాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మొక్కలు నాటాలన్నారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీవో శరత్‌రెడ్డి, ఏపీవో శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- అధికారులు టూర్ డైరీని మెయింటైన్ చేయాలి
- ప్లాస్టిక్ రహిత కలెక్టరేట్‌గా జిల్లా కార్యాలయం
- ప్రజావాణిలో 197 దరఖాస్తుల స్వీకరణ
- కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, జూలై 1 (నమస్తే తెలంగాణ): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలంటే మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు సమయపాలన తప్పనిసరి పాటించాలన్నారు. డివిజనల్, మండల స్థాయి అధికారులు మన పని విధానంపై ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనూస్, డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరామ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడం ప్రధాన ధ్యేయమన్నారు. తమ పరిధిలోని సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని లేనిపక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయాలని అన్నారు. ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు-53 రాగా, డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించిన సమస్యలు 17, పింఛన్లు 36, ఉపాధి ఉపాధి అవకాశాలు 5, ఇతర సమస్యలు 96 మొత్తం 197 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

పానాది స్థలం కబ్జా

వెల్దుర్తిలోని దేవతల చెరువుకు చెందిన 100 ఎకరాలకు సర్వే నంబర్ 2332, 1813, 1814, 1815ల మధ్య నీటి పారుదల కాల్వ, పాత పానాది (రహదారి) ఉండేది. ఆ పానాది, నీటి కాల్వ కబ్జాకు గురైందని గ్రామానికి చెందిన రైతులు ఆరోపిస్తున్నారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో వినతి పత్రాన్ని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ కృష్ణాగౌడ్, మాజీ వార్డు సభ్యులు కకుమార్, మహేశ్, నాయకుడు మల్లేశ్, కృష్ణ, మైసయ్య, మహేశ్‌యాదవ్, రవి, వెంకట్‌గౌడ్, శివ్వగిర్ అందజేశారు.

ప్రైవేట్ పాఠశాలలను పట్టించుకోరా?

జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై డీఈవో, ఎంఈవోలు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ ఆరోపించారు. పెద్ద శంకరంపేటలో నడుస్తున్న స్కూల్‌లో CBSE పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేళల్లో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. తూప్రాన్‌లోని ఐడియల్ స్కూల్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకున్నా, ఫైర్ సేఫ్టీ లేకున్నా విద్యార్థులకు ప్రాణాపాయం ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, జిల్లా నాయకులు రాకేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి దారి చూపరూ..

రామాయంపేట, జూలై1: తమ ఇంటికి వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు దారికి అడ్డంగా గోడను నిర్మించి, దారిలేకుండా చేశారని కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో కలెక్టర్‌కు బాధిత మహిళ సోమవారం ఫిర్యాదు చేసింది. మండలంలోని శివ్వాయపల్లి గ్రామానికి చెందిన సత్తమ్మ, ఆమె కూతురు శ్రీలత తమ గోడు వెల్లబోసుకున్నారు. 30 ఏండ్లుగా తాము ఇంటి నిర్మాణం చేసుకుని అక్కడే వెళ్తున్నామన్నారు. గొల్ల మల్లయ్య, ఎల్లయ్య ఇద్దరూ ఇంటికి రోడ్డుకు అడ్డంగా గోడను నిర్మించారన్నారు. తమకు న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపింది.

ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్.. 12 బైకులు స్వాధీనం

ద్విచక్ర వాహన దొంగలను చూపుతున్న ఎస్పీ బాలస్వామి

తూప్రాన్, జూలై 1: ఇండ్లు, దుకాణాల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి, వారి వద్దనుంచి 12 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ డాక్టర్ బాలస్వామి తెలిపారు. తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. తూప్రాన్ మున్సిపాలిటీలోని పోతరాజ్‌పల్లి కమాన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ బైకులపై అనుమానాస్పదంగా వెళ్తున్న వర్గల్ మండలం మక్త మైలారానికి చెందిన బూరుగుపల్లి స్వామి (35), బూరుగుపల్లి మల్లేశ్ (38)ను ఆపి తనిఖీ చేయగా ఈ విషయం బయటపడింది. స్వాధీనం చేసుకున్న 12 మోటార్ సైకిళ్లు మెదక్ జిల్లా తూప్రాన్, మనోహరాబాద్, సిద్దిపేట జిల్లా గజ్వేల్, ములుగు, కుకునూర్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితులు చోరీలకు పాల్పడ్డారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు శివానందం, యాదగిరి, కానిస్టేబుళ్లు సురేశ్, కృష్ణ, నాగేందర్ బాబును ఎస్పీ అభినందించారు. ఆయన వెంట తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ-2 యాదగిరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భారత నూతన న్యాయ, చట్టాల పరిచయం

న్యాయ చట్టాలను పరిచయం చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, జూలై1: నర్సాపూర్ కోర్టులో భారత నూతన న్యాయ చట్టాలను జూనియర్ సివిల్ జడ్జి అనిత సోమవారం పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులో న్యాయవాదుల సమక్షంలో నూతన న్యాయ చట్టాల పుస్తకాలను పరిచయం చేసినట్లు తెలిపారు. దండన కాదు న్యాయం ముఖ్యం అనే ఉద్దేశంతో దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రజలు, న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్, శివంపేట్ మండలస్థాయి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పీఎల్‌సీ కేసులను సమీక్షించి సమస్య పరిష్కారం కోసం సంబంధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఏపీపీ ఆర్.రాఘవేంద్ర, ఏజీపీ సత్యనారాయణ, బార్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రావు, ప్రకాశ్, స్వరూపారాణి, నాయబ్ తహసీల్దార్ మహేశ్‌కుమార్, శివంపేట్ నాయబ్ తహసీల్దార్ ఎం.డీ సఫరుద్దీన్, శివంపేట్ ఎంపీడీవో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, శివంపేట్ ఎంపీవో తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సహాయం

కౌడిపల్లి, జూలై 1: కౌడిపల్లికి చెందిన శంకర్ కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. మిత్రుడికి దవాఖాన ఖర్చుల నిమిత్తం పదో తరగతి బ్యాచ్‌మెట్లు రూ.76 వేల ఆర్థిక సాయాన్ని రవిగౌడ్, రాయగిరి, యాదుల్ , ఇక్బాల్, శ్రీనివాస్‌గుప్తా సోమవారం అందజేశారు.

మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు

మల్లె చెరువును పరిశీలిస్తున్న తహసీల్దార్ రజినీకుమారి

రామాయంపేట, జూలై 1: ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రజినీకుమార్ హెచ్చరించారు. సోమవారం స్థానిక మల్లె చెరువును సందర్శించి, మాట్లాడారు. కొన్ని రోజులుగా ప్రభుత్వ అనుమతి లేకుండా కొంతమంది వ్యాపారులు ప్రభుత్వ కండ్లు గప్పి చెరువులోంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఆపాలని, లేకుంటే ట్రాక్టర్లు, జేసీబీలు సీజ్ చేస్తామన్నారు. తహసీల్దార్ వెంట పురపాలిక ఏఈ కుశాల్ ఉన్నారు.

ధరణి సమస్యలు వెంటనే పరష్కరించాలి

- నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
- 29 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, జూలై 1: ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్త్రీశక్తి భవనంలో 29 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే విచారణ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గ్రేసీబాయికి సూచించారు. పాత రికార్డుల ప్రకారం అర్హులైన రైతులకు భూముల విషయంలో విచారణ చేపట్టి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, తహసీల్దార్ గ్రేసీబాయి, నాయకులు రాయిని మధు, నారాగౌడ్, సత్యనారాయణ, ఆర్ఎన్ సంతోష్‌కుమార్, దాచ సంగమేశ్వర్, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వైన్స్‌లో రూ.59వేల విలువైన మద్యం చోరీ

పరిశీలిస్తున్న సీఐ రంగకృష్ణ

వెల్దుర్తి, జూలై1: పట్టణంలోని తిరుమల వైన్స్ లో రూ.31 వేల నగదు, రూ.59 వేల విలువైన మద్యం బాటిళ్లు చోరీ అయిన ఘటన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగకృష్ణ, వెల్దుర్తి ఎస్సై నవతగౌడ్ ఘటనా స్థలాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల వైన్స్‌లోని సీసీ కెమెరాల మానీటర్‌ను ధ్వంసం చేసి, కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌పై మద్యం పోసి తగలబెట్టారన్నారు. క్లూస్ టీమ్ చేరుకుని ఆధారాలు సేకరించారు. వెల్దుర్తిలోని మరో మూడు దుకాణాల్లో చోరీకి యత్నించారు. వైన్స్ యజమాని సురేశ్, రైతు పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మట్టిదిబ్బ కూలి మహిళ మృతి

కౌడిపల్లి, జూలై1: మట్టిదిబ్బ కూలి మహిళ మృతి చెందిన ఘటన కౌడిపల్లి మండలం భుజిరంపేటలో సోమవారం జరిగింది. స్థానికులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. భుజిరంపేట గ్రామానికి చెందిన సంది శ్యామల(35) సొంత ట్రాక్టర్‌తో గ్రామ శివారులోని నేరేడు చెరువులోని మట్టిని తీసుకురావడానికి భర్త, కొడుకుతో కలిసి వెళ్లారు. మట్టి తవ్వుతుండగా భర్త, కొడుకు నీళ్లు తాగేందుకు పక్కనే ఉన్న చెట్టుకిందకు వెళ్లారు. శ్యామల మట్టి తవ్వుతున్న క్రమంలో దిబ్బకూలి అందులోనే పడిపోయింది. ఇది గమనించిన భర్త, కొడకు వచ్చి మట్టితీసి చూసేసరికి ఊపిరాడక మృతిచెందింది. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

యువతి అదృశ్యం

రమ్య

మనోహరాబాద్, జూలై 1: కళాశాలకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెట్ల గౌరారం గ్రామంలో జరిగింది. ఎస్సై సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెట్ల గౌరారం గ్రామానికి చెందిన సాతుకూరి రేణు, శ్రీను దంపతుల కూతురు రమ్య గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. గత నెల 29న ఉదయం కళాశాలకు వెళుతున్నానని చెప్పిన రమ్య, సాయంత్రం ఇంటికి రాలేదు. రమ్య ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో చుట్టుపక్కల తెలిసిన వాళ్లు, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సోమవారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుక్కలు, కోతుల బారి నుంచి కాపాడాలి

మెదక్ మున్సిపాలిటీ, జూలై 1: మెదక్‌లో కుక్కలు, కోతులు విపరీతంగా పెరిగిపోయాయని, వాటి నుంచి ప్రజలను కాపాడాలని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు అమీరోద్దిన్ మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కోతులు ముఖ్యంగా ఇళ్లలోకి వెళ్లి దాడులకు పాల్పడుతున్నాయని, అలాగే పలు వార్డుల్లో కుక్కలు విపరీతంగా పెరిగి విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతున్నాయన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మంచి పనులే గుర్తింపునిస్తాయి

ఎంపీపీ, వైస్ ఎంప